ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.06.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎన్.డి.ఎ పార్లమెంటరీ  సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతోంది. ఎన్.డి.ఎ కూటమి నేతగా ప్రధానమంత్రి  నరేంద్రమోదీ వరసగా మూడోసారి ఎన్నుకున్నారు.
2. రెండు రోజుల ప్రపంచ వరి సదస్సు ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభమైంది. దేశం నుంచి వరి ధాన్యం 100 దేశాలకు ఎగుమతి అవుతున్న నేపథ్యంలో ఈ సదస్సుకు ఎంతో ప్రాధాన్యత ఉంది.
3. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకులకు, సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల కౌంటింగ్ లో 3వరోజు  ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది.

New government - Centre

కేంద్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ముందు - న్యూఢిల్లీలో వివిధ పార్టీల మధ్య ఉత్కంఠభరిత చర్చలు జరుగుతున్నాయి. ఎన్డీయే - ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీలో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతోంది. బిజెపి, తెలుగుదేశం పార్టీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), శివసేన షిండే వర్గం, జనతాదళ్ (సెక్యులర్), ఎన్‌డిఎలోని ఇతర భాగస్వామ్య పార్టీలకు కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. కేబినెట్ ఏర్పాటుపై ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపే బాధ్యతను బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు అప్పగించారు. ఎన్.డి.ఎ కూటమి నేతగా ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... గత పదేళ్ళలో దేశ ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలో రానున్న ఇరవై సంవత్సరాలలో దేశం మరింత పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఇప్పుడు బిజెపి సీనియర్ నేత నరేంద్రమోది ప్రసంగం విందాం.

(సౌండ్ బైట్)

ఎస్ ఎస్ డి

Rice summit:

ప్రపంచ వరి సదస్సు ఈ రోజు హైదరాబాద్ లో మొదలైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఈ సదస్సులో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ కమాడిటీస్ సంస్థ – ICI, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రెండు రోజుల సదస్సును నిర్వహిస్తోంది. మన దేశం నుంచి వరిధాన్యం 100 దేశాలకు ఎగుమతి అవుతున్న నేపథ్యంలో, ఈసదస్సుకు ఎంతో

ప్రాధాన్యత ఉంది. మనదేశంలో వరిసాగుపై పరిశోధనలు, నాణ్యత, ఎగుమతుల పెంపుపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వరిశాస్త్రవేత్తలు, బియ్యం వ్యాపారులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

పర్యాటకం-జూపల్లి

రాష్ట్రంలో హరిత పర్యాటక హోటళ్ళలో పర్యాటకులు, సందర్శకులకు మెరుగైన వసతుల కల్పిస్తూ, నాలుగు నెలల్లో వాటిని మరింత అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. ప్రభుత్వ ఆదాయం పెంచడంతో పాటు ఆహ్లాదకర వాతారవణం ఉండేలా వీటిని తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించటానికి కృషిచేయనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ లో గోల్కొండ ఫెస్టివల్ నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని హరిత తారామతి బారాదరి రిసార్ట్ లో మంత్రి ఈ ఉదయం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ, తారామతి బారాదరి కీలకప్రదేశంలో, విశాలమైన ప్రాంగణంలో ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదన్నారు. ఇందుకు నిర్వహణలోపమే ప్రధాన కారణమన్న మంత్రి, ఇకపై నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తామనీ, ప్రభుత్వ సంస్థలను కూడా ప్రైవేట్ తో పోటీ పడేలా తీర్చిదిద్దుతామనీ చెప్పారు.

MSL

Lok adalat:

రేపు జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా రాష్ట్రంలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించి కేసులు పరిష్కరిస్తారు. పరస్పర అంగీకారంతో రాజీద్వారా కక్షిదారులు తమ కేసుల్ని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య

కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపు జరిగే లోక్  అదాలత్ కు సంబంధించి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో  రేపు నిర్వహించే లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ కోరారు. లోక్ అదాలత్ నిర్వహణపై, మాట్లాడుతూ ఆయన, గత మార్చి 16వ తేదీన నిర్వహించిన లోక్ అదాలత్ లో 2 వేలా346 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అంతకంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి క్రుషి చేయనున్నట్టు తెలిపారు.. వయసు, అనారోగ్యం, వాతావరణం కారణంగా బయటకు రాని వారి దరఖాస్తులను ఆన్ లైన్  ద్వారా కూడా తీసుకుంటామని తెలిపారు. మోటార్ వాహన కేసులు, ఈ చలాన్, ప్రక్రుతి  విపత్తులకు సంబంధించిన కేసులు కూడా రాజీ ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కరిస్తామన్నారు.

పిటిసి అసిఫాబాద్

సిరిసిల్ల -సహకార ఎన్నికలు

రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి నిన్న జరిగిన ఎన్నికలలో బి.ఆర్.స్ ప్యానల్ కు చెందిన 8 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున ఒకరు, బీజేపీ పక్షాన ఒకరు, మరో ఇద్దరు స్వతంత్రులు విజయం సాధించారు. 12 డైరెక్టర్ స్థానాలకు మొత్తం 61 మంది ఈ ఎన్నికలలో పోటీపడ్డారు. ఈరోజు జరిగే ప్రత్యేక సమావేశంలో, డైరెక్టర్లలో ఒకరు చైర్మన్ గా, మరొకరు వైస్ చైర్మన్ గా ఎన్నికవుతారు.

పిటిసి, రాజన్నసిరిసిల్ల

పెద్దపల్లి -పర్యటన

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఈ మధ్యాహ్నం పెద్దపల్లి జిల్లాలో ని సుందిళ్ల బ్యారేజీని సందర్శించనున్నారు. అనంతరం అక్కడ NDSA సూచనల మేరకు జరుగుతున్న మరమ్మత్తు, వరద ముంపు నివారణ పనులను పర్యవేక్షించనున్నారు. అక్కడినుండి అన్నారం బ్యారేజీ సందర్శనకు వెళతారు.

పిటిసి, కరీంనగర్

Mlc election:

వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల కౌంటింగ్ లో 3వరోజు ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓటులో ఏ ఒక్కరికీ కూడా విజయానికి అవసరమైన ఓట్లు లభించక పోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లు లెక్కిస్తున్నారు. ఇప్పటివరకు 37 మందిని ఎలిమినేషన్ ద్వారా తొలగించినప్పటికి గెలుపుకు అవసరమైన ఓట్లు లభించలేదు. కౌంటింగ్ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. సాయంత్రం లోగా విజేతలను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి పై 18 వేల 708 ఓట్ల లీడ్ లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన గెలుపుకు మరో 31 వేల 814 ఓట్లు కావలసి ఉండగా, సమీప ప్రత్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కు 50 వేల 522 ఓట్లు కావలసి ఉంది. దీంతో అదనపు కౌంటింగ్ సిబ్బందిని రప్పించి కౌంటింగ్ ముమ్మరం చేశారు.

పిటిసి నల్గొండ

రైలు  దోపిడీ

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్  -చిల్పూర్ మండలాల పరిధిలో, బుధవారం అర్ధ రాత్రి చిన్న పెండ్యాల -నష్కల్ రైల్వే స్టేషన్ ల సమీపంలో నర్సాపూర్ -నాగర్సోల్ ఎక్స్ ప్రెస్ రైలును ఆపి, దోపిడీ దొంగలు కొందరు మహిళల నుంచి బంగారాన్ని నగదును దొంగిలించారు.  బాధితులు కాజీపేట రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో  జి అర్ పి పోలీసులతో కలిసి స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ ఆధ్వర్యంలో పోలీసులు దోపిడి జరిగిన సంఘటన స్ధలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

పిటిసి, జనగామ